ప్రజాశక్తి
మంగళవారం 17 డిసెంబర్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

నేడు ఎయిమ్స్‌కు రాష్ట్రపతి

- స్నాతకోత్సవానికి సర్వంసిద్ధం
- డిగ్రీలు అందుకోనున్న మొదటి బ్యాచ్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) మొదటి స్నాతకోత్సవం మంగళవారం జరగనుంది. ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి దౌప్రది ముర్ము హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎస్పీ సతీష్‌కుమార్ సోమవారం పరిశీలించారు. కార్యక్రమానికి కళాశాల విద్యార్థులు, వైద్యులతోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులను, పరిమిత సంఖ్యలోనే అనుమతిస్తున్నారు. ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారని ఎయిమ్స్ డైరెక్టరు డాక్టర్ మాధబనందకర్ తెలిపారు. 2018లో ఎంబిబిఎస్ కోర్సును ప్రారంభించామని, ప్రస్తుతం కోర్సు పూర్తి చేసిన 49 మందికి డిగ్రీలు ప్రదానం చేయనున్నామని అన్నారు. వీరిలో నలుగురు గోల్డ్ మెడల్ పొందారని చెప్పారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవ సంచికను ఆయన ఆవిష్కరించారు. ఇదిలా ఉండగా కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియంను కలెక్టర్ పరిశీలించి సూచనలు అందజేశారు. స్నాతకోత్సవంలో పట్టాలు పొందిన విద్యార్థులు రాష్ట్రపతితో తీసుకొనే ఫొటో సెషన్ ఏర్పాట్లను పరిశీలించారు. వివిపీలు, అధికారుల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఫైర్‌సేఫ్టీ వెహికల్‌ను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందికి సూచించారు. పరిశీలనలో ఎయిమ్స్ డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ, డిఎస్‌ఓ పి.కోమలిపద్మ, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నటరాజ్, ప్రొఫెసర్ శంకరన్ పాల్గొన్నారు.

అమరావతిలో శాశ్వత భవనాలు

- రాజధాని అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు
- సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం
- రూ.24,276 కోట్లతో పనులకు కసరత్తు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతిలో ప్రస్తుతం ఉన్న తాత్కాలిక భవనాల స్థానంలో శాశ్వత భవనాలు నిర్మించాలని సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ అథారిటీ 43వ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు శాశ్వత భవనాల నిర్మాణంతో పాటు రాజధాని గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చించారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్‌లు, ఐకానిక్ భవనాల నిర్మాణాలకు రూ.24,276 కోట్లతో పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం మూడు రోజుల్లో టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని ప్రతిపాదించారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, ఇతర భవనాలను శాశ్వత ప్రాతిపదికన నిర్మించేందుకు అంచనాలను రూపొందించారు. అసెంబ్లీని 103 ఎకరాల్లో, 250 మీటర్ల ఎత్తులో 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు లేని రోజుల్లో ప్రజలు అసెంబ్లీ భవనంపై నుంచి రాజధానిని తిలకించే సౌకర్యం కల్పిస్తారు.

హైకోర్టు భవనాన్ని 20.32 లక్షల చదరపు అడుగులు, 42 ఎకరాల్లో 55 మీటర్ల ఎత్తున 8 అంతస్తుల్లో రూ.1048 కోట్లతో నిర్మించనున్నట్లు సమావేశం అనంతరం మంత్రి నారాయణ మీడియాకు తెలిపారు. సచివాలయంను 17.03 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 47 అంతస్తులతో నిర్మించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు మొత్తం 5 టవర్లతో కూడిన వివిధ భవనాలు 68.88 లక్షల చదరపు అడుగులలో రూ.4,688 కోట్లతో నిర్మిస్తామని తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేందుకు రూపొందించిన లే అవుట్లలో మౌలిక సదుపాయాల్లో భాగంగా 4 ప్రధాన రహదారులు, ఇతర సౌకర్యాలకు సంబంధించి 579.5 కిలోమీటర్ల మేర రోడ్ల అభివద్ధికి రూ.9,699 కోట్లు, ట్రంకు రోడ్లకు సంబంధించి రూ.7,794 కోట్లకు, ఎస్టీపీ పనులకు సంబంధించి రూ.318 కోట్లు మొత్తం కలిపి రూ.24,276 కోట్లకు ఈ 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం లభించిందన్నారు. వచ్చే సోమవారం నాటికి టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తామని, ఈ నెలాఖరులోగా వీలైనంత మేరకు టెండర్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి చెపాపరు. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే జనవరి ఆఖరులోగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను వచ్చే మూడేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రపంచంలో మొదటి 5 ఉత్తమ నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామన్నారు. గత ఐదేళ్లుగా రాజధాని నిర్మాణాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రస్తుతం నిర్మాణ పనుల రేట్లు భారీగా పెరిగిపోయాయన్నారు. టవర్స్ 41 శాతం, హైకోర్టుకు 28 శాతం రేట్లు పెరిగాయన్నారు. ల్యాండ్ పూలింగ్ చేపట్టిన 29 గ్రామాల్లో అన్ని రకాల చర్యలు చేపడతామని, రాజధాని రైతులకు అన్ని రకాల న్యాయం చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు జరిగిన సిఆర్‌డిఎ అథారిటీ సమావేశాల్లో మొత్తంగా రూ.45,249.24 కోట్లకు ఆమోదం లభించిందని, రాజధాని నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు.



విలేకర్లకు వివరాలు వెల్లడిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి

ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో నిరంతరంగా, విస్తృత పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా నూతన కార్యదర్శి వై.నేతాజి చెప్పారు. సోమవారం స్థానిక బ్రాడీపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాడుతూ 14, 15 తేదీల్లో నిర్వహించిన సిపిఎం జిల్లా మహాసభల వివరాలు, తీర్మానాలను, నూతన కమిటీని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ప్రజల నెత్తిన పెట్టే యత్నాన్ని అడ్డుకుంటామని, ప్రజలు ఎక్కడిక్కడ ప్రతిఘటించాని పిలుపునిచ్చారు. విద్యుత్ ఛార్జీల భారాలపై విస్తృతంగా గ్రామాల్లో, పట్టణాల్లో విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసనలు తెలపాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం మహాసభలో తీర్మానాన్ని ఆమోదించామని చెప్పారు. గుంటూరు జిల్లా సమగ్రాభివద్ధికి చర్యలు చేపట్టాలని, అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇళు మంజూరు చేయాలని, కార్మికులు వేతనాలు పున:నిర్ణయించాలని, అమరావతిలోనే ప్రజారాజధాని నిర్మించాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించాలని, కౌల్దార్లకు భూ యజమానులతో సంబంధం లేకుండా కార్డులు, రుణాలివ్వాలని, ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలని, అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, పంట కాల్వల్లో పూడిక తీయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దళితుల శ్మశాన స్థలాలు కేటాయించాలని, తదితర 21 అంశాలపై తీర్మానాలు ఆమోదించామని, వాటిపై రానున్న కాలంలో ఉద్యమ కార్యాచరణ చేపడతామని వివరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పాశం రామారావు, ఎన్.భావన్నారాయణ, ఇ.అప్పారావు, కె.నళినీకాంత్ పాల్గొన్నారు.



స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి సిబ్బందిని అడ్డుకున్న నాయకులు, స్థానికులు

స్మార్ట్ మీటర్లు ఏర్పాటును అడ్డుకున్న సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక 41వ డివిజన్ పరిధిలని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించటాన్ని స్థానిక ప్రజలు, సిపిఎం నాయకులు సోమవారం అడ్డుకున్నారు. కాలనీకి వచ్చిన సిబ్బందిని అడ్డుకొని వెనక్కి పంపించేశారు. ప్రజలు కూడా సిబ్బందిని గట్టిగా నిలదీయటంతో వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు మాట్లాడుతూ ప్రజలపై అదనపు భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించటాన్ని ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో భారీగా విద్యుత్ బిల్లులు పెరిగాయన్నారు. అసలైన బిల్లు కంటే అదనపు ఛార్జీలే ఎక్కువగా ఉంటున్నాయని, ఇప్పుడు రాత్రి ఒక విధంగా, పగలు ఒక విధంగా రీడింగ్ తీసి, ఛార్జీలు వసూలు చేయటానికి ఈ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్‌లో ప్రీపెయిడ్ విధానం తీసుకొని, ముందస్తుగా డబ్బులు చెల్లించిన మేరకే విద్యుత్ సరఫరా అందించేలా ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. లంచాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న అదానీకి లాభాలు చేకూర్చటానికి ఈ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ ఖాశిం షహీద్, జి.లూథర్‌పాల్, ఆది నికల్సన్, మస్తాన్‌వలి, కె.ఆంజనేయులు, కె.ఏడుకొండలు, ప్రభుదాసు, పి.ఆదిబాబు పాల్గొన్నారు.

వార్తలు మెయిన్‌లో

రేడియేటర్‌లో నీళ్ల కోసం వెళ్లిన విద్యార్థి

నీటి కుంటలో పడి మృతి

అతన్ని కాపాడేందుకు వెళ్లిన క్లీనర్ కూడా..

కాల్వలో పడి ఫార్మసీ విద్యార్థి మృతి

మృతదేహంతో రహదారిపై ధర్నా

20 వరకు జాతీయ ఇంధన వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు- 2024లో భాగంగా రూపొందించిన ప్రచార పోస్టర్లను సోమవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి ఆదాను ప్రతి ఒక్కరూ పాటించి భావితారాలకు ఇంధన వనరులను అందించాల్సి వుందన్నారు. విద్యుచ్ఛక్తి ఆదాలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలన్నారు. ఈ నెల 14 నుండి 20 వరకు జరిగే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలపై ప్రజలకు విరివిగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఖాజావలి, ఎస్.ఈ ఆపరేషన్ ఏ. వి. ఎల్. ఎన్. మూర్తి, సీఆర్డీఏ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, ఇ.ఇ శ్రీనివాసబాబు, నెడ్ క్యాప్ జిల్లా మేనేజర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నీరుకొండలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

తొమ్మిది నెలల్లో అధికారులకు నివాసాలు

రాజధానిలోని నీరుకొండ పర్యటనలో మంత్రి నారాయణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అమరావతిలో అధికారులకు నివాసాలను తొమ్మిది నెలల్లో సిద్ధం చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. మంగళగిరి మండలం నీరుకొండలో మాదల గోవర్ధన్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజధాని కోసం భూములిచ్చిన రైతులను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టిందని, అమరావతి పనులు చేయలేదని, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లతో గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసి ఇంజినీర్ల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియ జరగడానికే ఆరు నెలలు పట్టిందన్నారు. అయితే ఇప్పటికే రాజధానిలో రూ.20 వేల కోట్లకు పైగా పనులకు సిఆర్‌డిఎ అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు. నాలుగైదు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఏడాదిన్నరలోగా రోడ్లు పూర్తి చేస్తామని అన్నారు. గతంలో చెప్పిన విధంగానే మూడేళ్లలో రాజధాని నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. రాజధాని గ్రామం నీరుకొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సూచించారని, త్వరలోనే ఈ ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు. రాజధానిలో రైతుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు ధనేకుల రామారావు, మాదాల రాజేంద్ర, కాటూరి సుబ్బారావు, టిడిపి నాయకులు బెల్లంకొండ నరసింహారావు, టిటిడి బోర్డు సభ్యులు తమ్మిశెట్టి జానకిదేవి, కాటూరి మెడికల్ కాలేజ్ అధినేత సుబ్బారావు, ఏపీ రాన్ ఎమ్‌డి మాదాల అనిత, రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి పాల్గొన్నారు.

కుటుంబ కలహాల నేపథ్యంలో దాడి

నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి గొడ్డలితో దాడి చేసి నలుగురిని గాయపర్చిన సంఘటన మాచర్ల మండలం పశువేముల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పండ్ల హరిశ్చంద్ర తన అల్లుడు బెజవాడ బ్రహ్మం ఇరువురు కుటుంబ కలహాల నేపథ్యంలో గొడవ పడుతున్నారు. విషయం తెలుసుకున్న బ్రహ్మం అన్న బెజవాడ రమేష్, అక్కలు పండ్ల మంగమ్మ, పోచమల్ల పద్మ గొడవ పడవద్దని వారించారు. దీంతో కోపంతో హరిశ్చంద్ర గొడ్డలి తీసుకొని రమేష్, మంగమ్మ తలలపై నరకటంతో తీవ్ర గాయలు పాలయ్యారు. అలాగే అల్లుడు బ్రహ్మం, పద్మలపై కూడా హరిశ్చంద్ర గొడ్డలితో దాడి చేయటంతో గాయపడ్డారు. బాధితుల బంధువులు మాచర్లలోని ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన రమేష్, మంగమ్మలను మెరుగైన చికిత్సకై గుంటూరు తరలించారు. మాచర్ల రూరల్ సీఐ నఫీజ్బాష, టౌన్ సీఐ ప్రభాకర్, విజయపురిసౌత్ ఎస్ఐఐ షేక్ మహమ్మద్ షఫీ ఆసుపత్రికి వచ్చి బాధితుల దగ్గర వివరాలు సేకరించారు. పశువేముల గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ నఫీజ్ బాష తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 10 తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ పుస్తకాన్ని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ సోమవారం ఆవిష్కరించారు. నరసరావుపేటలోని డిఇఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలకు సులువుగా సన్నద్ధమైయ్యేలా పుస్తకం ఉందన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు మాట్లాడుతూ యుటిఎఫ్ తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ప్రచురించిన పుస్తకాన్ని లాభాపేక్షకు తావులేకుండా నామమాత్రపు ధరకు అందిస్తున్నట్లు చెప్పారు. అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు 7 పేపర్స్ పాట్రన్ - ఎగ్జామ్ ఓరియెంటెడ్‌లో రూపొందించారని ప్రతి సబ్జెక్ట్‌కు 4 నాలుగు మోడల్ పేపర్స్ ప్రశ్నలు, సమాధానాలతో



మోడల్ టెస్ట్ పేపర్ బుక్ ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్. చంద్రకళ యుటిఎఫ్ నాయకులు

రూపొందించారని తెలిపారు. గతేడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 80 శాతం పైగా ప్రశ్నలు యూటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన మోడల్ పేపర్స్ నుండి వచ్చాయని గుర్తు చేశూరు. కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్.ఖాశింపీరా, సహాధ్యక్షులు ఎ.భాగేశ్వరిదేవి, జిల్లా కార్యదర్శులు టి.వెంకటేశ్వర్లు, ఉషాశౌరిరాణి, తిరుపతిస్వామి, ఐక్య ఉపాధ్యాయ పత్రిక బాధ్యులు రవి చంద్రశేఖర్, జి.ఆంజనేయులు, నాయకులు పి.సత్యానందరావు, కె.వెంకటేశ్వరరావు, ఓ.కోటేశ్వరరావు, లింగారావు, డి.ఎన్.ఎస్ మూర్తి, ఎస్.కె.బాషా, వై.శ్రీనివాసరావు, రాఘవమ్మ, కార్మెల్ మేరీ పాల్గొన్నారు.

లబ్ధిదార్లకు త్వరలోనే టిడ్కో ఇళ్లు : చీఫ్‌విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

అమృత్, జల్‌జీవన్ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ రక్షితనీటిని త్వరలోనే అందిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులను అదేశించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ప్రజదర్బార్‌కు వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికం వైసిపి పాలనలో అరాచకాల బారిన పడినవారివేనన్నారు. భూకబ్జాల కేసులు, భూ దురాక్రమణలు కోకొల్లలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వినుకొండలోనూ అధికారుల్నే బెదిరించి మాఫియా నడిపారని, తమ స్థలాలు లాక్కున్నారని వాపోతున్నారని చెప్పారు. త్వరలోనే టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వినుకొండ పట్టణం భవిష్యత్‌లో 20 లక్షల జనాభా స్థాయికి చేరనుందని, అదే స్థాయిలో మౌలిక వసతులు పెంచుతామని చెప్పారు. శివశక్తి ఫౌండేషన్, పురపాలక సంఘం సౌజన్యంతో 4 చోట్ల బస్ షెల్టర్లు నిర్మిస్తామని తెలిపారు. 2 మురుగు నీటి శుద్ధి కేంద్రాలను మంజూరు చేయించామన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇస్తామని, ఇళ్ల స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వం ద్వారా భూసేకరణ చేసి ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వినుకొండలో పట్టణ గృహ నిర్మాణ పథకం కింద 4,020 ఇళ్లు తీసుకొస్తే వాటిలో 2 వేలకుపైగా ఇళ్లను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని, వాటిని మళ్లీ తీసుకొచ్చి పేదలకు నిర్మించి ఇస్తామని చెప్పారు.



ఎన్ఎస్‌పి మైదానాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు. కొండ మీద గుడి అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.2 కోట్లు ఇచ్చారని, టిటిడి కళ్యాణ మండపానికి రూ.3 కోట్లు, షాదీఖానాకు రూ.3.50 కోట్లు మంజూరు చేశారని, వాటికి మాస్టర్ ప్రణాళిక సిద్ధం కావడానికి 2 నెలలు పడుతుందని జీవీ ఆంజనేయులు తెలిపారు.

అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంప్ కృష్ణవేణి కళాశాల

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో నిర్వహించిన వర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల, మహిళలల అథ్లెటిక్స్ పోటీల్లో నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. మహిళా విభాగంలో 4 గోల్డ్ మెడల్స్, 5 సిల్వర్ మెడల్స్, 14 బ్రాంజ్ మెడల్స్ మొత్తం 23 మెడల్స్ సాధించి ఓవరాల్ ఛాంపియన్స్ రన్నర్స్‌గా నిలిచారని చెప్పారు. విశాలాక్షి ఆఫ్ మారథాన్‌లో గోల్డ్ మెడల్, మిక్స్డ రిలే సిల్వర్ మెడల్, 10 కిలో మీటర్ల రిలేలో సిల్వర్ మెడల్, ఎం.శిరీష హెప్టాతిలిన్ గోల్డ్ మెడల్, 800 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, 4x100 రిలేలో బ్రాంజ్ మెడల్, ఎం.హేమలత మిక్స్డ రిలేలో సిల్వర్ మెడల్, 4x400 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్, టి.కస్తూరి 400 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్, హాఫ్ మారథాన్ సిల్వర్ మెడల్, ఎం.చౌడేశ్వరి 400 మీటర్ల హడ్జిల్స్‌లో గోల్డ్ మెడల్ 4x400 రిలేలో బ్రాంజ్ మెడల్, ఎం.లక్ష్మీ పావని 400 మీటర్ల హడ్డిల్స్‌లో సిల్వర్ మెడల్, వినోదిని డిస్కస్ త్రోలో సిల్వర్ మెడల్, ఎ.అశ్విని హెప్టాతిలిన్‌లో బ్రాంజ్ మెడల్, బి.అలేఖ్య 1500 మీటర్ల పరుగు పందెంలో బ్రాంచ్ మెడల్, 4x400 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్,



పి.హేమలత హేమర్ త్రోలో బ్రాంజ్ మెడల్, కె.అనూష 400 మీటర్ల రిలేలో బ్రాంజ్ మెడల్, సిహెచ్. దుర్గ భవాని రేస్ వాక్‌లో బ్రాంజ్ మెడల్, భవ్య జ్యోతి హైజంప్‌లో బ్రాంజ్ మెడల్, గోపీనాథ్ మిక్స్డ రిలేలో సిల్వర్ మెడల్, యెహోవమిక్స్డ రిలేలో సిల్వర్ మెడల్, మెడల్స్ సాధించారని కళాశాల పీడీ ఈదర ఆదిబాబు వివరించారు. వీరిని ప్రిన్సిపాల్‌తోపాటు కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ఎస్.కె మహమ్మద్, అధ్యాపకులు అభినందించారు.

గ్రామాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి - పెదనందిపాడు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ వారి ఆధ్వర్యంలో కాకుమాను ఎంపిడిఒ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ అను అంశంపై శిక్షణా కార్యక్రమం రెండవ బ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ చేబ్రోలు రవిబాబు మాట్లాడుతూ పేదరికం లేని మెరుగైన జీవనోపాధి కలిగిన గ్రామాలు, ఆరోగ్యవంతమైన, బాలహిత, సమృద్ధిగా నీరు కలిగి, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయము మరియు భద్రత, సుపరిపాలన కలిగిన, మహిళా స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దాలని తదితర అంశములపై శిక్షణ నిర్వహించారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన వారిచే మండల అధికారులకు, గ్రామ సర్పంచులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రవబాబు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి షేక్ గుల్జార్ బేగం, మండల అధికారులు పాల్గొన్నారు.



చిలకలూరిపేట పురపాలకసంఘం

ఆర్.ఓ.సి.నెం.149/2022/ఎ2 **తేది: 16-12-2024**

బహిరంగవేలం నోటిసు

చిలకలూరిపేట పురపాలకసంఘమునకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు అయినటువంటి శ్రీ ప్రకాశం బిల్డింగ్- 2 మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం. 18 మరియు 19 (జనరల్ కేటగిరి), శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 15(జనరల్ కేటగిరి), IDSMT-B BLOCK (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ దక్షిణం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపురూము నెం. 16 మరియు 18 (జనరల్ కేటగిరి) శ్రీ గాంధీ పార్క్ ఉత్తరం వైపు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.4,7,9,10, మరియు 11 (జనరల్ కేటగిరి), శ్రీ వడ్డే నాగేశ్వరరావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూము నెం.1 మరియు 8 (జనరల్ కేటగిరి), శ్రీ సోమేపల్లి సాంబయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం.6 (D) (జనరల్ కేటగిరి) శ్రీ బింగి రామూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపురూమునెం.7,8, మరియు 9 (SC కేటగిరి) 11 (ST కేటగిరి) 10 మరియు 12 (జనరల్ కేటగిరి), లకు బహిరంగా వేలం నిర్వహించబడును.

కావున సదరు షాపురూములను స్వాధీనం చేసిన నాటి నుండి 3 సంవత్సరాల వరకు గుత్తహక్కులను కల్పించుటకు గాను ది.20.12.2024 తేది అనగా శుక్రవారం ఉదయం 11.00 గంటలకు పురపాలకసంఘ కార్యాలయం నందు శ్రీయుత మున్సిపల్ కమీషనరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారిచేగాని షాపురూముల బహిరంగావేలంపాటలు నిర్వహించబడును.

గమనిక: మిగిలిన వివరముల కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు పొందగలరు.

సం/- కమీషనరు
చిలకలూరిపేట పురపాలకసంఘం

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో : సత్తెనపల్లి.
ఓ.యస్. నెం. 209/2023

బిట్వీన్ :
కొత్త వెంకటరత్నం ....వాది
మరియు
సొలస హనుమంతరావు ... ప్రతివాది
టు :
సొలస హనుమంతరావు, తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 39 సం॥లు, నివాసం : హుస్సేన్‌నగరం గ్రామం, పెదకూరపాడు మండలం.

పై నెంబరు గల దావాలో వాది మీపై ప్రామిసరీ నోటీసు బాకీ రికవరీ నిమిత్తం దావా దాఖలు చేయగా మీకు కోర్టు ద్వారాను, మరియు పోస్టు ద్వారాను సమన్లు పంపియున్నను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 19-12-2024న వాయిదా వేసియున్నారు. ఆ రోజున మీరు పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచ వలసియున్నది. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 19-12-2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

శ్రీ పి.వి. నరసింహశాస్త్రి,
వాది తరపు న్యాయవాది, సత్తెనపల్లి.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
I.A. No.218/2024 IN DISPUTE NO.18/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD.. NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER
......PETITIONER/DISPUTANT
AND
MR.M.NAGESWARA RAO AND OTHERS
...RESPONDENTS/OPPONENTS

TO
RESPONDENT/OPPONENT
NO.6: MRS.KUMBHA LAKSHMI, W/O. K.NAGESWARA RAO, OCC:BUSINESS, R/O. D.NO.14-123/A, YELLAMANDA (P), NARASARAOPET (M), PALNADU DIST.

పై నెంబర్ లో మీరు Respondent/Opp No.6 అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరులో శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కనుక పై నెంబరు పిటిషన్ (IA.218/2024) ది. 4-01-2025 న వాయిదా ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ వకీలు గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు లో మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI.
O.S. No. 401/2024

Between:
Devineni Kasi Annapurna ....Plaintiff
AND
Shaik Dariya Bi & 2 others ...Defendants

To:
D-1: Shaik Dariya Bi, W/o Late Shaik Pacha, a/a 65 years, Hindu, Housewife, R/o D. No. 6-15-4, Veera Raghavulu Veedhi, Salt Bazaar, Tenali, Guntur District,
D-2: Shaik Rehman Baji, S/o Late Shaik Pacha, a/a 45 years, Hindu, Business, R/o D. No. 6-15-4, Veera Raghavulu Veedhi, Salt Bazaar, Tenali, Guntur District.
D-3: Shaik Kalesha, S/o Late Shaik Pacha, a/a 43 years, Hindu, Business, R/o D. No. 6-15-4, Veera Raghavulu Veedhi, Salt Bazaar, Tenali, Guntur District.

పైన పేర్కొన్న దావాలో శ్రీ కోర్టువారు మీకు పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలనే సదరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఈ నోటీసులు పేపరు ద్వారా ప్రచురించవలసినదిగా శ్రీ కోర్టువారు ఆదేశించినారు. ది. 10-01-2025 ఉదయం 10-30 గం.లకు మీరు వ్యక్తిగతంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ పైన పేర్కొన్న న్యాయస్థానము నందు హాజరై సమాధానము చెప్పుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియ జేయటమైనది.

(గౌ॥ కోర్టువారి ఆదేశములతో)

నన్నపనేని మాధవరావు,
వాది తరఫు న్యాయవాది, తెనాలి.
సెల్ : **9493244873**

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్.నెం.1487/2022

బిట్వీన్:
ముద్దం వివేకానంద రెడ్డి ..... వాది
మరియు
చాగంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ... ప్రతివాది
టు,
చాగంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, తండ్రి.బాలి రెడ్డి,పూర్వ నివాసం, ప్రత్తిపాడు (గ్రామం & మం), గుంటూరు జిల్లా, ప్రస్తుత నివాసం.ఫ్లాటు నెం.401, తిరుమల ప్యాలెస్,శ్రీ వెంకటేశ్వర స్వామి ఎదురు, బృందావనం గార్డెన్స్ 5వలైను, గుంటూరు-6

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:07-01-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:07-01-2025

ఎం.ఎస్.పి.వి.రమణ మూర్తి,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం ప్రకాష్ నగర్ కాపురస్తులు అయిన ఆసం వెంకట ఆంజనేయ శివ ప్రసాదరెడ్డి గారి భార్య ప్రమీల రాణి గారి నుంచి సమాచారం పొంది యావన్మందికి తెలియజేయడం ఏమనగా

మా క్లయింట్ గుడిబండ్ల వీరస్వామి గారి కుమారుడు సుబ్బారావు గారి ద్వారా విక్రయం పొందిన ఆస్థి తాలూకు లింక్ దస్తావేజు నెం.5799/2003 రు, ప్రకాష్ నగర్ రిజిష్టారు ఆఫీస్ నందు జిరాక్స్ తీసుకునే క్రమంలో ఎక్కడో జారి పోవడం జరిగింది. ఎంత వెతికినా కనిపించలేదు. సదరు విషయమై నరసరావు పేట, టౌన్ పోలీసు వారికి ఫిర్యాదు చేసి యున్నాము. ఎవ్వరికైన దొరికినచో ఈ క్రింద తెలిపిన అడ్రస్ కు తెలియచేయగలరు. ఈ దస్తావేజు ద్వారా ఎవరైనా ఏ విధమైన లావాదేవిలు జరిపిన యెడల అట్టి లావదేవిలు అన్నియు నా క్లయింటును ఏ విధంగా బద్దురాలనూ చేయజాలవని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది. అట్టి ఆస్తి విషయంలో ఏవైనా పేచీలు సమస్యలు అభ్యంతరముల ఉన్నచో వెంటనే యీ దిగువ అడ్రస్ కు తెలియపరచవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
సింగం చంద్రశేఖర్,
వై. సురేష్ బాబు,
డి.మస్తాన్‌రావు
అడ్వకేట్స్, నరసరావుపేట.
సెల్ నెం. **95734 27200, 98665 63697 8179261369.**

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.22/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MS. SHAIK FARHANA AND OTHERS
...OPPONENTS

TO
OPPONENT NO.1: MS.SHAIK FARHANA, D/O.SHAIK JOHN VALI, OCC:BUSINESS, R/O.D.NO.D.NO.11-10-1, NEAR KRISHNAVENI JR.COLLEGE LINE, RAJULA COLONY, SATTENAPALLI.
OPPONENT NO.5: MRS.MOHAMMAD TASLEEMA, D/O.MD.RAHAMAN, OCC:BUSINESS, R/O.D.NO.11-10-1, NEAR KRISHNAVENI JR.COLLEGE LINE, RAJULA COLONY, SATTENAPALLI.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 5 of you and 4 others for recovery of Rs.3,92,918/- (Rupees THREE LAKHS NINETY TWO THOUSAND NINE HUNDRED AND EIGHTEEN ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent Nos.1 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
ఓ.యస్.నెంబర్:348/2023

బిట్వీన్:
అన్నంబొట్ల శ్రీనివాసరావు ...వాది
వర్సెస్
గంగవరపు భాస్కర్ ...ప్రతివాది
టు
గంగవరపు భాస్కర్, తండ్రి.రాఘవయ్య, హిందువు, వయస్సు షుమారు 42సం.లు, డోర్ నెం.8-88, రెసిడెన్సీ. నాదెండ్ల గ్రామము మరియు మండలము, పల్నాడు జిల్లా.

పై నంబర్ దావా నందు మీరు ప్రతివాది అయివున్నారు. కోర్టు వారు మీకు సమన్లు/నోటీసులను పంపిననూ మీరు తీసుకోనక, కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై నంబరు దావాలో మీయొక్క హాజరు నిమిత్తమై తేది:31-12-2024నకు వాయిదా అయి వున్నది. కనుక సదరు వాయిదా తేదిన మీరు ఉదయం 10-30ని॥లకు స్వయముగా కాని, వకీలు ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరయి సదరు దావాలో మీ అభ్యంతరములు తెలియజేసుకొనగలరు, లేనియెడల మీ పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.

//కోర్టు వారి ఆర్డరు ప్రకారము//

స్థలం:చిలకలూరిపేట
తేది:13-13-2024

ఇట్లు
పోలూరు పాండురంగారావు,
పోలూరు పురుషోత్తమరావు,
న్యాయవాదులు,
చిలకలూరిపేట.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
I.A. No.219/2024 IN DISPUTE NO.15/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD.. NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER
...PETITIONER/DISPUTANT
AND
MR.M.NAGESWARA RAO AND OTHERS
...RESPONDENTS/OPPONENTS

TO
RESPONDENT/OPPONENT
NO.6: MRS.KUMBHA LAKSHMI, W/O. K.NAGESWARA RAO, OCC:BUSINESS, R/O. D.NO.14-123/A, YELLAMANDA (P), NARASARAOPET (M), PALNADU DIST.

పై నెంబర్ లో మీరు Respondent/ Opp No.6 అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరులో శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కనుక పై నెంబరు పిటిషన్ (IA.219/2024) ది.4-01-2025న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ వకీలు గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరులో మీకు గల ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.15/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.M.NAGESWARA RAO AND OTHERS
...OPPONENTS

TO
OPPONENT NO.6: MRS.KUMBHA LAKSHMI, W/O.K.NAGESWARA RAO, OCC:BUSINESS, R/O.D.NO.14-123/A, YELLAMANDA (P), NARASARAOPET (M), PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.6 of you and 5 others for recovery of Rs.8,33,340/- (Rupees EIGHT LAKHS THIRTY THREE THOUSAND THREE HUNDRED AND FORTY ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent No.6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:872/ 2024

Between:
Panjab National Bank,Kothapeta Branch,Guntur,Rep.by it's Manager
....Plaintiff
And
Vajrala Dasaradha Rami Reddy
..... Defendant

To.
Vajrala Dasaradha Rami Reddy, S/o.Veera Reddy,R/o.Door No. 2-14-159/66/1, SriNagar, Sthambala garuvu, Guntur (City,Md.,&Dist.)

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:06-01-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:06-01-2025

గాదె ఎరుకల రెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
బ్రాడీపేట, గుంటూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
I.A.No.208/2024 IN DISPUTE NO.33/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD.. NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER
...PETITIONER/DISPUTANT
AND
MR.N.BRAMHA RAO AND OTHERS
...RESPONDENTS/OPPONENTS

TO
RESPONDENT/OPPONENT
NO.4: MR.CHUNDU NARASIMHARAO S/O. CH. RAMA SUBBAIAH, R/O. D.NO.10-637, NARAYANAPURAM, DACHEPALLI (P&M), PALNADU DIST.

పై నెంబర్ లో మీరు Respondent/Opp No.4 అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరులో శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కనుక పై నెంబరు పిటిషన్ (IA.208/2024) ది. 4-01-2025 న వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ వకీలు గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు లో మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.18/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.M.NAGESWARA RAO AND OTHERS
...OPPONENTS

TO
OPPONENT NO.6: MRS.KUMBHA LAKSHMI, W/O.K.NAGESWARA RAO, OCC:BUSINESS, R/O.D.NO.14-123/A, YELLAMANDA (P), NARASARAOPET (M), PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.6 of you and 6 others for recovery of Rs.8,43,755/- (Rupees EIGHT LAKHS FORTY THREE THOUSAND SEVEN HUNDRED AND FIFTY FIVE ONLY) and the same is posted to 4-01-2025 for the appearance of you i.e., Opponent No.6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

మహారాజశ్రీ నరసరావుపేట ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS NO: 89/2018

1) పబ్బిశెట్టి సూర్యనారాయణ (Died) మరి కొందరు .... వాదులు
మరియు
1) ధూళిపాళ్ల కరుణ మరి కొందరు .... ప్రతి వాదులు
4వ ప్రతివాది:- కోడూరి సుజాత భర్త శ్రీనివాసరావు నివాసం: రాముల వారి దేవాలయం దగ్గర, చౌత్ర సెంటర్, గుంటూరు.

పై దావా లోని ఇందలి 4 వ ప్రతివాదికి, ఇందలి వాది ఎన్ని పర్యాయములు నోటీసులు పంపియున్ననూ తీసుకోనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది. వాయిదా 31-12-2024 న వాయిదా అయి ఉన్నది. కావున ది.31-12-2024 వ తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులమేరకు)

వాయిదా ది.31-12-2024

ఇట్లు
ముత్తువరపు శ్రీనివాసరావు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ నెం. **9603037801**

ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 15/24 ఇన్ ఓ.యస్.నెం. 501/2020

బిట్వీన్ :
పరుచూరి అరుణకుమారి .... డిహెచ్ఆర్
వర్సెస్
కొడాలి సుబ్బారావు ... జెడిఆర్
టు,
కొడాలి సుబ్బారావు, తండ్రి :నాగయ్య, కేరాఫ్ కొసరాజు నందకుమార్, డోర్ నెం. 20-10-8, గొల్లమూడి వారివీధి, శివాలయం దగ్గర, చినరావూరు, తెనాలి.

పై నెంబరు దావాలో U/021 Rule 66 ప్రకారం శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనకకాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 3-1-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం గం. 10-30 లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీపరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 3-1-2025

ఇట్లు
మాదినేని రామ్‌ప్రసాద్,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది, తెనాలి.
సెల్ : **92464 69955**

IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI.
1.A. No. 969/2024 IN O.S. No. 401 / 2024

Between:
Devineni Kasi Annapurna
....Petitioner/Plaintiff
AND
Shaik Dariya Bi & 2 others
.....Respondent/Defendants

To:
R-1: Shaik Dariya Bi, W/o Late Shaik Pacha, a/a 65 years, Hindu, Housewife, R/o D. No. 6-15-4, Veera Raghavulu Veedhi, Salt Bazaar, Tenali, Guntur District,
R-2: Shaik Rehman Baji, S/o Late Shaik Pacha, a/a 45 years, Hindu, Business, R/o D. No. 6-15-4, Veera Raghavulu Veedhi, Salt Bazaar, Tenali, Guntur District.
R-3: Shaik Kalesha, S/o Late Shaik Pacha, a/a 43 years, Hindu, Business, R/o D. No. 6-15-4, Veera Raghavulu Veedhi, Salt Bazaar, Tenali, Guntur District.

పైన పేర్కొన్న పిటీషన్‌లో గౌ॥ కోర్టువారు మీకు పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు కావాలనే సదరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున గౌ॥ కోర్టువారు సదరు నోటీసులు ప్రజాశక్తి పత్రిక ద్వారా ప్రచురించవలసినదిగా ఆదేశించియున్నారు. కావున ది. 10-01-2025 ఉదయం 10-30 గం.లకు మీరు వ్యక్తిగతంగా గానీ, లేక లాయరుగారి ద్వారా గానీ పైన పేర్కొన్న గౌ॥ కోర్టువారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కొనవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయటమైనది.

(గౌ॥ కోర్టువారి ఆదేశములతో)

నన్నపనేని మాధవరావు,
వాది తరఫు న్యాయవాది, తెనాలి.
సెల్ : **9493244873**

బిల్లుల దహనం.. 20న ధర్నాకు తీర్మానం..





ప్రజాశక్తి-ముప్పాళ్ల

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని మాదల లైబ్రరీ సెంటర్ వద్ద విద్యుత్ బిల్లులను దహనం చేశారు. నాయకులు జి.జాలయ్య, టి.బ్రహ్మయ్య, వై.సుబ్బారావు, జి.పద్మ, జి.కొండలు, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, సిహెచ్.రాజేశ్వరి, మస్తానమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

విద్యుత్ భారాలను నిరసిస్తూ మండల కేంద్రమైన యడ్లపాడులోని ప్రధాన రహదారిపై విద్యుత్ బిల్లు ప్రతులను దహనం చేశారు. సిపిఎం యడ్లపాడు శాఖకార్యదర్శి బి.పీటర్ మాట్లాడారు. నాయకులు జి.హరి బాబు, ఎ.సుబ్బారావు, ఎం.సాంబశివరావు, ఎన్.కాళి దాసు, పి.సాంబశివరావు, కె.రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట


చిలకలూరిపేటలో మాట్లాడుతున్న పి.వెంకటేశ్వర్లు

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును, అదాని కంపెనీలతో విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని వివిధ పార్టీలు, సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ మేరకు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం సోమవారం జరిగింది. నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ ప్రమాదకర విధానాలపై ప్రజల్లో చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేకుంటే ఈ భారాలకు అంతే ఉండదని చెప్పారు. సీమాంధ్ర శ్రేయస్సు సమితి అధ్యక్షులు అల్లాభక్షు, జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌస్, సిపిఐ నాయకులు నిర్మల, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ, విసికె పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ముత్తాయ్య, లోక్‌సత్తా నాయకులు భానుప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.లూథర్ మాట్లాడుతూ రీఛార్జి అయిపోతే విద్యుత్ సరఫరా వెంటనే నిలిచిపోతుందని, తిరిగి రీఛార్జి చేసుకునే వరకూ ఆ కుటుంబం చీకట్లోనే ఉండాల్సి వస్తుందని చెప్పారు. సామాన్యులకు ఇది చాలా ఇబ్బందికరమన్నారు. విద్యుత్ ఒప్పందాల్లో అదానీ అవినీతి, కుంభకోణాలకు పాల్పడినా అతని కంపెనీలకే కాంట్రాక్టులు ఇవ్వడం దారుణమన్నారు. ఇవి పూర్తిగా చీకటి ఒప్పందాలన్నారు. రూ.1750 కోట్ల కోసం జగన్ 5 కోట్ల ఆంధ్రులను తాకట్టు పెట్టటం దుర్మార్గమన్నారు. వాటిని రద్దు చేస్తామన్నా చంద్రబాబు మాట తప్పారని విమర్శించారు. ఉద్యమాల ద్వారా ఈ విధానాలను తిప్పికొడదామన్నారు. ఇందులో భాగంగా 20వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని సమావేశంలో తీర్మానించారు. టి.ప్రతాపరెడ్డి, పి.రామారావు, పి.భారతి పాల్గొన్నారు.

బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా గుంటూరు జిల్లా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్


విజేతలకు ట్రోఫీని అందచేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ధూళిపాళ్ల లయోలా ఇంజినీరింగ్ కాలేజీలో 68వ స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలు సోమవారం ముగియగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బాలుర విభాగంలో గుంటూరు జిల్లా విజేతగా నిలవగా రెండో స్థానాన్ని పశ్చిమగోదావరి, మూడోస్థానాన్ని విజయనగరం జట్టు దక్కించుకున్నాయి. బాలికల విభాగంలోనూ గుంటూరు విజేతగా నిలవగా రెండు, మూడు స్థానాలను శ్రీకాకుళం, విజయనగరం జిల్లా జట్లు సొంతం చేసుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఇ.వంశీకృష్ణారెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.నరసింహారావు, సహాయ కార్యదర్శి సి.హెచ్.పద్మాకర్, టోర్నమెంట్ పరిశీలకులు సి.నాగేంద్ర, యు.నీలిమ, టిడిపి నాయకులు ఎ.అమరేశ్వరారావు, కె.శ్రీనివాసరావు, జాన్‌బాబు, డి.కోటేశ్వరరావు, కె.జయరావు పాల్గొన్నారు.

కామన్వెల్త్ క్రీడల విజేతకు ఎమ్మెల్యే సత్కారం

ప్రజాశక్తి - వినుకొండ

కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్-2024లో స్వర్ణం, కాంస్య పతకాలు సాధించిన పెదకంచర్లకు చెందిన రామినేని రోహన్‌ను చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం తన కార్యాలయంలో సత్కరించారు. గత నెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా జరిగిన 11వ కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో రోహన్ 63 కిలోల విభాగంలో స్వర్ణం, ఎలైట్ విభాగంలో స్వర్ణంతో పాటు క్లబ్స్ విభాగంలో కాంస్యం అందుకున్నాడు.



పనులైనా చూపాలి.. భృతి అయినా ఇవ్వాలి..

పండగల రోజుల్లో పనుల్లేక కూలీల ఇబ్బందులు : వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వ్యవసాయ పనుల్లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారని, వారికి ఉపాధి హామీ పనులను వెంటనే చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకాయలపాటి శివనాగరాణి డిమాండ్ చేశారు. సంఘం పల్నాడు జిల్లా విస్తృత సమావేశం స్థానిక పుతుంబాక భవన్లో సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య అధ్యక్షతన సోమవారం జరిగింది. శివనాగరాణి మాట్లాడుతూ పత్తి చివరి దశకు వచ్చిందని, మిర్చి కోతలు సరిగా ప్రారంభం కాలేదని దీంతో కూలీలకు పనులు కరువయ్యాయని చెప్పారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల నేపథ్యంలో ఖర్చులు పెరుగుతాయని, ఈ క్రమంలో పనుల్లేకుండా పేదల అవసరాలు ఎలా తీరతాయని ప్రశ్నించారు. ఉపాధి హామీ ద్వారా జిల్లాలో కేవలం 2469 కుటుంబాలకు మాత్రమే వంద రోజులు పని పూర్తి చేయించారని, మిగతా కుటుంబాలకు వంద రోజులు పని చూపాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని అన్నారు. పని చూపలేకుంటే నిరుద్యోగ భృతి అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని కోసం కూలీలు అర్జీలు పెట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వ్యవసాయ కూలీలకు కూలి రూ.200-350 మాత్రమే ఇస్తున్నారని, రూ.500 అయినా లేకుంటే కుటుంబాలు గడవడం కష్టమవుతుందని అన్నారు. ఈ కూలి అమలయ్యేలా అధికారులు ప్రచారం నిర్వహించాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజల మీద వేసిన భారం కూలీలకు మరింత తీవ్రమైన భారంగా మారిందని, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ పథకం ప్రమాదంలో పడుతుందని చెప్పారు. సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసమంటూ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, పేదలు వ్యవసాయ కూలీలు సాగు చేసుకుంటున్న వివిధ రకాల భూములకు ఈ సదస్సుల ద్వారా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న వి.శివనాగరాణి

కనీసం ప్రభుత్వ అమలు చేసే రైతు సంక్షేమ పథకాలైనా వర్తింపజేయాలన్నారు. మిర్చి కోతలు ప్రారంభం అయితే ఒక గ్రామం నుండి మరో గ్రామానికి కూలీలు పనుల కోసం వెళ్తారని, ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జె.భగత్, కె.నాగేశ్వరరావు, డి.సుజాత, ఎస్.లూథర్, జె.రాజ్‌కుమార్, షేక్ సాయిబా, ఎం.నాగేశ్వర రావు, డి.అప్పారావు, బి.రామారావు, డి.పేతురు, ఏపూరి వెంకటేశ్వర్లు, బి.బాలకోటయ్య, ఎన్‌వి రాజు, కంచర్ల నాగేశ్వరరావు, కె.ముసలారెడ్డి, ఇశ్రాయేలు పాల్గొన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పల్నాడు కలెక్టర్ గ్రీవెన్స్‌కు 40 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్)కు వచ్చే ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి 40 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ఎడ్ల పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వై.శ్రీనివాసరావు

గురజాలలో ఎడ్ల పందేలు ప్రారంభం

ప్రజాశక్తి - దాచేపల్లి

గురజాల పట్టణంలోని శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి 31వ వార్షికోత్సవ సందర్భంగా ఎడ్ల బండ లాగుడు బలపదర్శన పోటీలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ పోటీలను పట్టణంలోని మాడుగుల అడ్డరోడ్డు వద్ద కమిటీ వారు ఏర్పాటు చేసిన గ్రౌండ్లో నిర్వహిస్తున్నారు. మాజీ ఎంపీపీ పి.కాంతారావు, ఇతర నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు ధనలక్ష్మి కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-ఈపూరు : ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల నెట్‌బాల్ పోటీలకు ఎ.ముప్పాళ్లలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు ఎ.వెంకటరమణ, పి.రమేష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు. ఈనెల 13, 14వ తేదీల్లో చిలకలూరిపేటలోని డిఆర్‌ఎన్ఎస్ సివిఎస్ కాలేజీలో జరిగిన నెట్‌బాల్ అంతర్ కళాశాలల పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, జనవరి రెండవ తేదీ నుండి రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో వీరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. ఎంపికైన వారిని కళాశాల కరస్పాండెంట్ - సెక్రటరీ ఎం.రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాస్, సిహెచ్ అరవింద్, కె.వంశీ అభినందించారు.

వారం రోజుల పాటు ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి- ఈపూరు : మండలంలో ఏడు రోజులపాటు ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ కె.ప్రభాకరరావు సోమవారం తెలిపారు. 17,18 తేదీలలో కొచ్చర్ల గ్రామ సచివాలయంలో, 19, 20 తేదీల్లో ఎ.ముప్పాళ్ళ గ్రామ సచివాలయం, 26న బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 27, 28 తేదీల్లో కొండ్రముట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేయించుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

రైతుల ఖాతాల్లో సొమ్ము వేయకుంటే ఆందోళన

బస్తాకు రూ.7 వేలు ఒప్పందాన్ని అమలు చేయాలి

ఇన్సూరెన్స్ ప్రతినిధులతో రైతుసంఘం నాయకులు

దుగ్గిరాల కోల్డ్‌స్టోరేజ్‌లో ఫోరెన్సిక్ ఫైర్ అధికారుల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు



రైతుల పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

2024 జనవరి 19న దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో రైతులు రైతులు నిల్వ చేసుకున్న పసుపు అగ్నికి ఆహుతి అయింది ఆ సందర్భంగా పురస్కరించుకొని రైతు సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన ఫలితంగా వ్యవసాయ మంత్రి దగ్గర బ్యాగ్ కు 7000 రూపాయలు ఇచ్చేటట్లు ఒప్పందం కుదిరింది ఆ ఒప్పందాన్ని తక్షణమే అమలు జరపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్‌రావు కోరారు. సోమవారం న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ బొంబాయి వారు పంపిన హైదరాబాద్ కు చెందిన యునైటెడ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు ఫోరెన్సిక్ ఫైర్ ఆఫీసర్ జుబేర్ తదితరుల బృందం దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్ కి వచ్చి రైతులతో వారి బాండ్లను తదితరు వివరాలను స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ లో బాధితుల ధ్రువీకరణ చేపట్టారు. వారు సోమవారం ఈ సందర్భంగా బాధితుల బాండ్లు తదితర వివరాలను పరిశీలించారు. లంక ప్రాంతాల నుండి సు దూర ప్రాంతాల నుండి రైతులు అధిక సంఖ్యలో వారి బాండ్లతో తరలివచ్చారు .రెండు రోజులపాటు ఇక్కడే పరిశీలించిన అనంతరం రాని వారి గ్రామాలకు వెళ్లి విచారిస్తామని తెలిపారు. ఈ పని 30 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ సాధ్యమైనంత త్వరలో విచారణ పూర్తి చేసి ప్రధాన కార్యాలయానికి నివేదిక పంపిస్తామన్నారు. ఈ బందంలో శివ సాయి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు జొన్నా శివశంకరరాదవు మాట్లాడుతు 30 రోజులలోపు ఇన్సూరెన్స్ వస్తుందని హామీ ఇచ్చారని, ఇన్సూరెన్స్ జనవరి 19 లోపు రైతుల ఖాతాలో జమ చేయకపోతే జనవరి 19 నాటికి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రైతులతో కలసి హెచ్చరించారు. కార్యక్రమంలో కోల్డ్ స్టోరేజ్ కన్వీనర్ వేములపల్లి వెంకట రామయ్య కో కన్వీనర్ వెంకటేశ్వరరావు పసుపు రైతు సంఘ నాయకులు మొలక శివసామిరెడ్డి వెంకటరెడ్డి జెట్టి బాలరాజు మన్ను నాగమల్లేశ్వరరావు భీమవరపు కోటిరెడ్డి బుర్ర ముక్కు గోపాలరెడ్డి శ్రీహరి రవి పాల్గొన్నారు

హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

విద్యుత్ బిల్లులను దహనం చేసి సిపిఎం నిరసన



ప్రజాశక్తి - దుగ్గిరాల

తాము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు, తగ్గిస్తామని ఎన్నికల్లో హామీలు, ఇచ్చిన కూటమి ప్రభుత్వము ప్రజల్ని మోసం చేసిందని నాయకులు విమర్శించారు. సోమవారం తుమ్మపూడి గ్రామం ఎస్సీ కాలనీలో విద్యుత్ చార్జీలను తగ్గించాలని బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన, ఆరు నెలల పాలనలోనే 15,486 కోట్లు ప్రజలపై భారం వేసిందన్నారు విద్యుత్ చార్జీల బారాన్ని నిరసిస్తూ కరెంటు బిల్లులను దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం నాగమల్లేశ్వరరావు, ఎం నరసింహారావు అచ్చియ్య, మధుసూదన్ రావు ప్రమీల, నాగార్జున వెంకటగిరి చిన్నోడు అశోక్ తదితరులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

పెంచిన విద్యుత్ బిల్లులకు నిరసనగా విద్యుత్ బిల్లులను మేడికొండలో దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బొట్ల రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను పెంచబోమని, స్మార్ట్‌మీటర్లు బిగించమని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపి వసూలు చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని, అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం బిజెపి అదానీ స్నేహం వదులుకోలేక స్మార్ట్ మీటర్లు దొంగతనంగా బిగిస్తున్నారు అన్నారు. విద్యుత్ రేట్లు తగ్గించే వరకు, ప్రజలు ఆందోళనలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.





ప్రజాశక్తి-తెనాలిరూరల్ :ట్రూ అప్ చార్జీలు, ఎఫ్పిపిసిఎ పేరుతో విద్యుత్ బిల్లులలో వేసిన ఆదనపు చార్జీలను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ చంద్ర బాబు నాయడు కాలనీలో విద్యుత్ బిల్లులను తగలబెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కాంలకు సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారాలను రద్దు చేయాలని సిపిఎం తెనాలి కమిటి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. . సీఎం ఇచ్చినమాటకు కట్టుబడి వుండాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెబి ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి, ఎన్ రాజ్యలక్ష్మి, ఎన్ ఈశ్వరి, ఆశాబీ తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు ఛానల్ పనులు చేపడతాం

ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత ప్రభుత్వ హయంలో నీటిపారుదల రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని గుంటూరు ఛానల్ పనులు త్వరలో చేపడతామని ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు తెలిపారు. గుంటూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ కార్యకర్తలు, నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్య, టిసి మెంబర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టి సి మెంబర్లు ఎలక్షన్లలో నూరు శాతం విజయం సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అధ్యక్షులు, టిసి మెంబర్లను అభినందించారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల నీటి పారుదల రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు మంజూరుకు కసరత్తు జరుగుతోందన్నారు. నల్లమడ వాగు ఆధునికీకరణ, అగ్రికల్చర్ హబ్ ప్రారంభిస్తామన్నారు. రాబోయే రోజుల్లో రైతాంగానికి పూర్తి చేయూతనిస్తామని, ప్రతి ఎన్నికల్లోనూ కూటమివిజయం కోసం కృషి చేయాలన్నారు.

ఎర్రబాలెంలో పేదల ఇళ్లు తొలగించొద్దు : సిపిఎం

ఈ 11 రోడ్డు నిర్మాణంలో ఇళ్లు తొలగించకుండా ఎలైన్మెంట్ మార్చాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధానిలో ఈ 11 రోడ్డు నిర్మాణంలో పేదల ఇళ్లు తొలగించకుండా ఏలైన్మెంట్ మార్చాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఎర్రబాలెంలో ఈ లెవెన్ రోడ్ లోని పేదలతో జరిగిన విస్తృత సమావేశంలో రవి మాట్లాడుతూ ఈ11, రోడ్డు నిర్మాణం కొరకు సర్వే చేసిన ప్రాంతంలో వందల మంది పేదల ఇళ్లు పోయి నిరాశ్రయులుగా మారే పరిస్థితి ఉందన్నారు. ఇళ్లు ప్రత్యామ్నాయంగా కొండపై రోడ్డు వేసేందుకు కావలసినంత స్థలము ఉందని ఆ స్థలంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని రవి కోరారు. ప్రభుత్వ అధికారులు ఎర్రబాలెంలో పేదల కు ఇళ్ల పట్టాలిస్తామని ఇటీవల సర్వే చేశారని, పేదలంతా తమ ఇళ్లకు పట్టాలొస్తాయని ఎదురుచూస్తున్న సమయంలో హఠాత్తుగా రోడ్డు నిర్మాణం పేరుతో పేదల ఇళ్లపై నుండి మార్కింగ్ చేయడంతో తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ అధికారులు వచ్చి జనవరిలో ఖాళీ చేయాలని చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితిలో పేదలు ఉన్నారని అన్నారు. మంత్రి లోకేష్ చొరవ తీసుకొని ఎర్రబాలెంలో పేదల ఇల్లు తొలగించకుండా ఈ లెవెన్ రోడ్డు అలైన్మెంట్ మార్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రవి కోరారు. సమావేశంలో సిపిఎం ఎర్రబాలెం శాఖ కార్యదర్శి అత్తులూరి వీర వెంకయ్య, ఇళ్ల తొలగింపుకు మార్కింగ్ చేసిన ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ఈ విషయమై ప్రజాదర్బారులో మంత్రి లోకేష్‌కు అర్జీ అందజేయాలని మార్కింగ్ ఇచ్చిన ఇళ్ల బాధితులు నిర్ణయించారు.

మాట్లాడుతున్న ఎం రవి



చివరి భూములకు నీరందించేలా కృషి

ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

చివరి భూములకు కూడా నీరు అందించేలా నీటి సంఘాల అధ్యక్షులు కృషి చేయాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ కోరారు. సోమవారం గుంటూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్ల అభినందన సభలో వారిని అభినందించిన అనంతరం ఆయన ప్రసంగించారు. నీటి సంఘాల అధ్యక్షులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయంలో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగం మీద పూర్తిగా దృష్టి సారించిందన్నారు. నాగార్జున సాగర్ చివరి భూములు మన నియోజకవర్గానికి చెందినవి.. కాలువలు బాగుచేపించి ఆఖరి భూముల వరకు నీరు అందించడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయదారులు, కౌలుకు వ్యవసాయం చేసేవారు అత్యధికంగా ఉన్నారని కౌలు రైతులకు బీమా, సబ్సిడీలు వచ్చేలా కృషి చేస్తామని వ్యవసాయ పనిముట్లు సరఫరా చేస్తామన్నారు. రూ. 32 వేల కోట్లతో పనులు రాజధానిలో జరుగుతున్నాయని తెలిపారు. టిడిపి నాయకులు కంచర్ల శివరామయ్య, నూతలపాటి రామారావు, గుంటుపల్లి మధుసూధనరావు, నార్నె శ్రీనివాసరావు, పుట్టి రామచంద్రరావు, అబ్దుల్ గని, తలశిల ప్రసన్న కుమార్, మండవ చిన నరసింహారావు, మల్లిపెద్ది రమేష్, పాములపాటి శివన్నారాయణ, మైనేని గిరిజ, జనసేన జిల్లా కార్యదర్శి తడవర్తి కేశవ్ పాల్గొన్నారు.



14వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి :తమకు న్యా యంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 14 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు ఎం శివకుమారి, వేముల దుర్గారావు, బి వెంకటేశ్వర్లు, ఎఫ్ టి యు (న్యూ) నాయకులు కే కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరారు. దీక్షలో ఏ రమాదేవి, ఈ శారమ్మ, డి నాగమల్లేశ్వరి, యు రమణ, వి దుర్గా, కూర్చున్నారు. కార్యక్రమంలో పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్, ఎస్కే సుభాని, డి నాగేశ్వరరావు, టి దుర్గా భవాని, గురవయ్య, నూర్జహాన్, షేక్ కైరునిషా, ఎస్కే బేక్, ఎస్కే ఆసియా, బి అంకయ్య, ఎం ఆశీర్వాదం, ఏ ఆది నారాయణ, బి సూర్యప్రకాష్, ఎస్ కే భాష, బుజ్జి, లక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చాంద్‌భాష

ఉద్యోగుల సమస్యలపై సబ్‌కమిటీని నియమించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యలపై చర్చించటానికి ఈనెల 19న జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో క్యాబినెట్ సబ్ కమిటీ నియమిస్తూ నిర్ణయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష కోరారు. సోమవారం నగరంలోని ఎపిజిఇఎ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ వేతన సంఘం కాలపరిమితి ముగిసి 18నెలలు అవుతుందని, ఇంత వరకూ 12వ వేతన సవరణ సంఘం నియమించలేదన్నారు. అలాగే దాదాపు రూ.25వేల కోట్లు ఉద్యోగులకు బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం షెడ్యూలు విడుదల చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమ బద్ధీకరణ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, విశ్రాంతి ఉద్యోగులకు అడిషనల్ క్వాంటం తదితర అంశాలు సబ్ కమిటీ వేసి చర్చించి పరిష్కరించాలన్నారు. సమావేశంలో జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ కరీముల్లా శాఖదరి, జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



'మరో గబ్బిలం'కు పురస్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన ప్రముఖ కవయిత్రి, రచయిత, బల్లికురవ గ్రామంలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న గంగవరపు సునీత రచించిన 'మరో గబ్బిలం' పుస్తకానికి జాషువా జాతీయస్థాయి అవార్డు లభించింది. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపా రు. ఆమెకు దుగ్గిరాలకు చెందిన గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ వారు విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి పురస్కారం ప్రకటించారు.



సేంద్రీయ ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి- పెదకూరపాడు

సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని పెదకూరపాడు తహసీల్దార్ డానియేలు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆర్గానిక్ ఉత్పత్తి స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. పెదకూరపాడు అభివృద్ధి వేదిక కన్వీనర్ దర్శి శేషారావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే వారందరూ ఆర్గానిక్ ద్వారా పండించిన పంట ఉత్పత్తులు, ఆకుకూరలు, కూరగాయలు, కారము, బియ్యం తదితర వాటిని ఉపయోగించుకోవాలన్నారు.

నీటి సంఘాలతో సాగునీటి కష్టాలకు చెల్లు

ప్రజాశక్తి - రెంటచింతల

నీటి సంఘాల ఏర్పాటుతో సాగునీటి కష్టాలకు చెక్ పడిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులు మండలంలోని మంచికల్లు గ్రామంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు రైతులు నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతాంగం అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. చివరి భూముల వరకు నీరు అందించేలా చూడాలన్నారు. ఆయకట్టుకు ఎంత నీరు వదలాలో సంఘాలు చూసుకొని అన్నదాతలకు వెన్నుదన్నుగా ఉండాలని సూచించారు.

ఆధార్ నమోదు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ చేయించుకునేందుకు మండలంలోని నందిగామ, పాకాలపాడు గ్రామ సచివాలయాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 17 నుంచి 20 వరకు, 26 నుంచి 28 వరకు ఈ కేంద్రాలు పనిచేస్తాయని చెప్పారు.

కాంగ్రెస్ నేత 'ఆర్కే' మృతి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రాధాకృష్ణ మూర్తి (ఆర్కే) (68) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. సత్తెనపల్లికి చెందిన ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్, పీసీసీ ప్రధాన కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ సంతాపం వ్యక్తం చేశారు.

వినతులకు నిర్ణీత సమయంలో పరిష్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావు పోలీసు సిబ్బందికి సూచించారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో సుమారు75 ఫిర్యాదులను స్వీకరించారు. క్రోసూరు మండలం విప్పర్ల గ్రామానికి చెందిన నర్రా రమేష్.. ఈ ఏడాది లక్ష్మీశెట్టి రవికుమార్, తన్నీరు మార్కండేయులకు రూ.70 లక్షల విలువైన 300 క్వింటాళ్ల పత్తి, 360 క్వింటాళ్ల మిర్చి విక్రయించగా రూ.9 లక్షలు మాత్రమే వారు చెల్లించారని తెలిపాడు. రూ.61లక్షలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే దూషిస్తూ దాడి చేశారని వాపోయాడు.



ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామాలపాడు రైతులు



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

భూములు లాక్కొన్నారు.. కర్మాగారం లేదు!

ప్రజాశక్తి -దాచేపల్లి

కర్మాగారం పెడతామని చెప్పి.. గతంలో తమ భూములను కారుచౌకగా లాక్కొన్నారని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని గ్రామాలపాడు గ్రామానికి చెందిన మై హెూమ్ బాధిత రైతులు సోమవారం నరసరావుపేటలోని పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు. 2006 నుంచి 2012 వరకు కారు చౌకగా భూములు కొనుగోలు చేసి, నేటికీ సిమెంట్ ఫ్యాక్టరీ కర్మాగారం నిర్మాణం చేయకుండా, బాధిత రైతులను పట్టించుకోకుండా వదిలేశారని ఆరోపించారు. 15 రోజుల్లో భూములు ఇచ్చిన రైతులకు తిరిగి భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్ము కోటేశ్వరరావు, పి మంగయ్య, ఆర్. కోటేశ్వరరావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి

ప్రజాశక్తి-మాచర్ల

ఏసుక్రీస్తు చూపిన శాంతిమార్గాన్ని మానవాళి అనుసరించాలని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని వి.వి.ఎస్ గార్డెన్స్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఐక్య గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంగా మెలగాలని ఆకాంక్షించారు. ఇతరుల పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలన్నారు. క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పోలూరి నరసింహారావు, టిడిపి నాయకులు యాగంటి మల్లికార్జునరావు, ఎనుముల కేశవరెడ్డి, కొమెరా దుర్గారావు, కజ్జం సైదయ్య, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, సాతులూరి కుమార్, మాచర్ల వాసు, పేరు వల్ల పుల్లారావు, బానవత్ వజ్రం నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

బాగ్స్ మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సండే స్కూలు చిన్నారులు నత్య ప్రదర్శనలతో అలరించారు. దేవుని మహిమ పరుస్తూ స్త్రీల సమాజం వారు మధురమైన గీతాలు ఆలపించారు. క్రీస్తు పుట్టుక, సాయం చేసే చేతులు అనే రెండు లఘు నాటికలను అద్భుతంగా ప్రదర్శించారు. సంఘ కాపరి రెవరెండ్ జరుగుమల్లి ఇజ్రాయేలు వాక్యోపదేశం చేశారు. విజయవాడలోని వుడ్ పేట తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ గుజ్జర్లపూడి శరత్, తహసీల్దార్ కె.ఎస్.చక్రవర్తి, ఎక్సైజు సంధ్యారాణి, రవీంద్ర తదితరులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో వేడుకలు

ఉద్యోగ అవకాశాల్లో సాఫ్ట్‌స్కిల్స్ కీలక పాత్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు సాఫ్ట్ స్కిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని పలువురు వక్తలు అన్నారు. నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మోటివేషన్ స్పీకర్ స్కిల్, విల్ డెవలప్మెంట్ ఎల్.ఎల్.పి బెంగళూర్ ఫౌండర్ డాక్టర్ జగన్నాథరావు ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు కోసం ముందడుగు వేయాలన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు స్కిల్, విల్ డెవలప్మెంట్ ఫౌండేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ జగన్నాథరావు



22న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని కన్నా క్యాంపు కార్యాలయంలో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 22తేదీన విద్యా కేంద్రం డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, టిడిపి నాయకులు కళ్లం వీరభాస్కర రెడ్డి, దరువూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య విద్యార్థులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

ప్రతిభ కలిగిన పేద ఆర్యవైశ్య విద్యార్థులకు పేదరికం అడ్డు కారాదని వాసవి విజ్ఞానజ్యోతి సత్తెనపల్లి గౌరవ అధ్యక్షులు వెలుగూరి సుబ్బరాయుడు, ఎల్ఐసి మేనేజర్ జీవీఎస్ సురేష్ బాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం వెన్నాదేవిలోని వాసవి గార్డెన్స్‌లో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అనంతరం 45 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు.

విద్యతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, నేటి పోటీ ప్రపంచంలో విద్య చాలా ప్రాముఖ్యమని కార్డ్ సంస్థ ప్రతినిధి ఎన్.పూర్ణకంటి బ్రహ్మచారి అన్నారు. మండల కేంద్రంలోని ముప్పాళ్ల ఎస్సీ కాలనీలో సోమవారం జరిగిన బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఏరియా కోఆర్డినేటర్ మన్నం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్డ్ సంస్థ పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గనికపూడి సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం సంస్థ ఆర్గనైజర్లకు దుస్తులు పంపిణీ చేశారు.



వణికిస్తున్న చలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణం, పల్లె అనే తేడా లేకుండా చలిపులి వణికిస్తోంది. శీతల గాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సాయంత్రమైతే చల్లటి వాతావరణం.. ప్రజలను ముసుగు తన్నేలా చేస్తోంది. వెచ్చదనం కోసం గ్రామీణ ప్రాంతాల్లో మంటలను ఆశ్రయిస్తున్నారు. ఉదయం 9గంటలైనా సూరీడు రావడం లేదు. పొగమంచు దట్టంగా కమ్మేస్తోంది. చల్లటి గాలుల ప్రభావంతో చిన్నాపెద్దా తేడలేకుండా సీజనల్ వ్యాధుల బారినపడు తున్నారు. వాతావరణం మార్పుల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

గుంటూరు జిల్లా

మంగళవారం 17 డిసెంబర్ 2024



కళ్యాణి(ఫైల్ ఫొటో)

మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని మార్కండేయ కాలనీలో నివాసం ఉంటున్న మహిళా కానిస్టేబుల్ కళ్యాణి (34) ఫ్యానుకు ఉరి పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఆమె.. ప్రస్తుతం తాడేపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పట్టణ పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేశారు.

టిడ్కో గృహాల్లో మౌలిక వసతుల కోసం ధర్నా

ప్రజాశక్తి-మంగళగిరి

నిడమర్రు టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని, రుణాలను రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి ఎంటీఎంసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజధాని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజ్ మాట్లాడుతూ.. నిడమర్రు గ్రామం టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు కనీస మౌలిక సదుపాయాలు కరవ-య్యాయని తెలిపారు. చుట్టూ ప్రహరీ లేక బయట నుంచి పశువులు, పాములు వస్తున్నాయని చెప్పారు. మందుబాబులు అర్ధరాత్రి వేళల్లో ఇళ్ల సముదాయాల మధ్యకు వచ్చి, తలుపులు కొడుతున్నారని తెలిపారు. మంచినీటి సౌకర్యం లేక బయట కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల మురుగు మొత్తం పక్కనే ఉన్న పొలంలో చేరుకుపోయి దోమలు, దుర్వాసన వస్తోందని తెలిపారు. సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ రాజధాని గ్రామాల్లో ఉన్న టిడ్కో గృహాల రుణాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కూలు, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.ఎస్.చంగయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, రామచంద్రరావు, టిడ్కో గృహాల లబ్ధిదారులు ముసలయ్య, తులసి, శ్రీను, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో కలసి ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు



అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణంలోని ఇందిరానగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రానికి ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రీ స్కూల్ పిల్లలకు ఆట బొమ్మలు, పుస్తకాలు, టీవీ, వాటర్ ఫిల్టర్, రైస్ కుక్కర్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర హోలిస్టిక్ డెవలప్మెంట్ ఛైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 60 అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి అందజేస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టు సీడీపీవో సులోచన, ఏసీడీపీవో సరిత, సెక్టార్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, రత్నకుమారి, అంగన్‌వాడీ టీచర్లు అంజలి, సునీత, కళ్యాణి పాల్గొన్నారు.

రైతన్న కోసం 760 కిలోమీటర్ల ప్రయాణం

➤ పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు 30 రోజులపాటు ఓ వ్యక్తి సాహసం

ప్రజాశక్తి-మంగళగిరి

అన్నదాత కష్టాన్ని.. నేడు అతను పడుతున్న ప్రయాసను తెలియజేసేందుకు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టిలో పెట్టేందుకు అనంతపూర్ జిల్లా హిందూపురం మండల్ శాసనకోట గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి సాహసమే చేశాడు. ఓ రైతు బిడ్డగా.. 30 రోజులపాటు తన ఎడ్ల బండిపై, సుమారు 760 కిలోమీటర్లు ప్రయాణం చేసి, మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి సోమవారం చేరుకున్నాడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు ప్రయత్నించినా వీలు పడలేదు. ఆయనను కలిసి వినతి పత్రం ఇచ్చేవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని స్పష్టం చేశాడు. రైతు ఎవరినీ మోసం చేయడని.. అదే సమయంలో అందరి చేతిలో మోసపోతున్నాడని వివరించాడు. నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లోకి వస్తున్నాయని, ఇదే జరిగితే భవిష్యత్ తరాలకు మంచి ఆహారం అందించలేకపోతామని తెలిపారు. రైతు లేకపోతే భవిష్యత్ తరాలకు వ్యవసాయం అనేది ఎక్కడో పుస్తకాల్లోనే చదువుకోవాల్సి వస్తుందని చెప్పాడు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కు రైతులంటే ఎంతో ప్రేమ ఉందని.. ఆయనకే సమస్యలు వినిపించేందుకు వచ్చానని వివరించాడు. రైతులకు పురుగుల మందులు, యూరియా ఎంఆర్‌పీ ధరలకే అందుబాటులోకి తీసుకొచ్చి, న్యాయం చేయాలని కోరాడు.



ఉప ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చిన నవీన్



సమన్వయంతోనే సుస్థిర అభివృద్ధి

ప్రజాశక్తి- చేబ్రోలు

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ కోసం ప్రజల భాగస్వామ్యం, సమర్థవంతమైన ఆర్థిక ప్రణాళికతోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేసినప్పుడే సాధ్యమవుతుందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిణి కె.లలిత అన్నారు. సోమవారం పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై శిక్షణ కార్యక్రమాన్ని చేబ్రోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తొమ్మిది మానవ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ రాష్ట్ర పర్యవేక్షకులు వెంకటరావు పలు అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా శిక్షణ రిసోర్స్ పర్సన్ అనురాధ , ఈవోపీఆర్‌డీ టి.ఉషారాణి, డాక్టర్ శైలజ, మండల కోఆర్డినేటర్ స్వచ్ఛభారత్ మిషన్ జి.ప్రసాద్, ఏఈ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

చిన్నకొండ్రుపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం గద్దె శ్రీనివాస్ చక్రవర్తి, యూఎస్ఏ మిత్రులు కలిసి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జంపాల విజయ్ కుమార్, ఛైర్మన్ పోతురాజు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల సభ్యులు గడిపటి రాణి, వి.వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



రోటరీ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - పెదనందిపాడు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అనేక రకాలుగా ఉచిత సేవలందిస్తూ, వారికి జీవనోపాధి కల్పించడం ప్రశంసనీయమని పెదనందిపాడు తహసీల్దారు శంకర్‌బాబు అన్నారు. బీజీఆర్ మైనింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్, రోటరీ క్లబ్ సహకారంతో స్థానిక అశోక హైస్కూల్లో సోమవారం 16 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ముఖ్య అతిథిగా మాట్లాడారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్.శివప్రసాద్, పోపూరి లక్ష్మీనారాయణ, సభ్యులు వై.రమణయ్య, స్కూల్ డైరెక్టర్ నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో 'అరవింద' విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎంటీఎంసీ పరిధి కుంచనపల్లి అరవింద హైస్కూల్ విద్యార్థి మెరుగుపాల హసీష్ బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన స్కేటింగ్లో ప్రావీణ్యం సంపాదించడానికి తల్లిదండ్రులు, కోచ్, ఉపాధ్యాయుల సహకారం ఉందన్నాడు. ఈ సందర్భంగా అరవింద స్కూల్ ఉపాధ్యాయులు హసీష్‌ను అభినందించారు.



ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక చినరావూరులోని ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహిం చారు. టి. ప్రేమరాజు, దీనమ్మ ఆధ్వర్యంలో జరిగిన వేడుక ల్లో చిన్నారులకు బైబిల్ క్విజ్, డ్రాయింగ్, క్రైస్తవ పాటలు, కంఠస్థ వాక్యాల పోటీలను నిర్వహించారు. విజేతలకు ఈ నెల 25న నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో బహుమతులు అందజేయను న్నామని ప్రేమరాజు తెలిపారు. అనంతరం సండే స్కూల్ విద్యార్థులతో కలసి కేక్ కత్తిరించి, పంచిపెట్టారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

బీసీ వసతిగృహాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి-మంగళగిరి

బీసీ హాస్టల్ విద్యార్థులకు భద్రతతో కూడిన విద్యనభ్యసించేందుకు వీలుగా ప్రతి వసతిగృహం, గురుకుల పాఠశాలల్లో ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ప్రకటించడంపై హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. వసతిగృహ భవనాల మరమ్మతులకు రూ.25 కోట్లు కేటాయించడం సంతోషదాయకమని తెలిపారు. నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా 10 ఎకరాల స్థలంలో రూ.10 కోట్ల వ్యయంతో జ్యోతిబా పూలే-సావిత్రిబాయి పూలేల స్మృతి వనాన్ని అద్భుత కట్టడంగా నిర్మించాలని కోరారు.

పీజీఆర్ఎస్‌లో 8 అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. రెవెన్యూ 1, హౌసింగ్ సంబంధించి 2, పంచాయతీ, జీజీహెచ్ 1, ఆర్టీవో 1, ఐసిడిఎస్ 1, డీఆర్‌డీఏ 1, మార్కెటింగ్ 1 వినతులు వచ్చినట్లు తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో కిరణ్మయి తెలిపారు.



ఇంధన పొదుపు అందరి బాధ్యత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇంధన పొదుపు అందరి బాధ్యతని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆపరేషన్స్) తెనాలి డివిజన్ ఈఈ వీవీ చిరంజీవి అన్నారు. తెనాలి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఇంధన పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యుత్, బొగ్గు, ఆయిల్స్, గ్యాస్, నీరును పొదుపుగా వాడుతూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఫైవ్ స్టార్ రేటింగ్ ఐఎస్ఐ మార్కు కలిగిన విద్యుత్ పరికరాలను అమర్చుకొని, ఇంధన పొదుపు పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.అశోక్ కుమార్, ఏఈలు లక్ష్మీనారాయణ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సోలో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సోలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు విభాగం సహాయ కోఆర్డినేటర్ బి.శేఖర్ బాబు తెలిపారు. బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నాలుగో సంవత్సరం విద్యార్థి కలివరపు రాముతో నిర్వహించే ఈ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ పోస్టర్‌ను సోమవారం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు ఆవిష్కరించారు. మూడు రోజులపాటు విశ్వవిద్యాలయంలోని డైక్మన్ ఆడిటోరియంలో ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశ్వవిద్యాలయంలో ఫైన్ ఆర్ట్స్ కోర్స్ ప్రారంభించిన తరువాత జరిగే మొదటి సోలో ఎగ్జిబిషన్ ఇదే కావడం గమనార్హం.

కిట్స్ అధ్యాపకులు చంద్రారెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలోని ఎంబిఎ విభాగానికి చెందిన కె.చంద్రారెడ్డికి ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. చంద్రారెడ్డి 'మోడరేటింగ్ ఎఫెక్ట్ ఆఫ్ హెచ్ఆర్ అనలటిక్స్ ఆన్ హెచ్ఆర్పి అండ్ ఆర్గనైజేషనల్ ఎఫెక్టివ్ నెస్' అనే అంశంపై పరిశోదన చేశారని, ఆయనకు ఏఎన్‌యు ఎంబిఎ, హెచ్ఆర్ఎం విభాగం ప్రొఫెసర్ వి.తులసీదాస్ గైడ్‌గా వ్యవహరించారన్నారు. డాక్టర్ చంద్రారెడ్డిని కళాశాల చైర్మన్ సుబ్బారావు, కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.బాబు తదితరులు అభినందించారు.



చంద్రారెడ్డిని అభినందిస్తున్న కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు



బహుమతులు పొందిన విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి

చిత్రలేఖనంలో సుమేధా స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో రెయిన్‌బో ఆర్ట్స్ అకాడమీ గుజరాత్ వారు గత నెల్లో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 31 బంగారు, 34 వెండి, 8 కాంస్య, 7 ఉత్తమ ప్రతిభా పతకాలు మొత్తం 80 బహుమతులు గెలుపొందారని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అలాగే స్కూల్ డైరెక్టర్‌ను కళారత్న అవార్డుతో సత్కరించారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు.



మీడియాతో మాట్లాడుతున్న డి.ఎస్.పి కె.నాగేశ్వరరావు

ట్రాన్స్‌ఫార్మర్‌లలో కాపర్‌వైర్ దొంగల ముఠా అరెస్టు

రూ 3.50 లక్షల విలువైన 350 కిలోల రాగి తీగ స్వాధీనం : డిఎస్‌పి కె నాగేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పొలంలో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లలో కాపర్‌వైర్ దొంగతనానినికి పాల్పడుతున్న ప్రకాశం, పల్నాడు జిల్లాలకు చెందిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ 3.50 లక్షల విలువైన 350 కేజీల కాపర్ తీగె స్వాధీనం చేసుకున్నామని నరసరావుపేట డి.ఎస్.పి కె.నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఐనవోలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి కె.నాగేశ్వరరావు మాట్లాడారు. పొలంలో ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపర్ దొంగతనంపై వస్తున్న ఫిర్యాదులపై స్పందించిన పల్నాడు జిల్లా ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నరసరావుపేట డి.ఎస్.పి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు వినుకొండ రూరల్ సి.ఐ బి.ప్రభాకర్, ఐనవోలు ఎస్.ఐ బివి కృష్ణారావు తమ సిబ్బందితో పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిసర ప్రాంతాలలో ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందుతులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. కాపర్ తీగె దొంగతనానికి సంబంధించి పల్నాడు జిల్లాలో 19, ప్రకాశం జిల్లాలో 8 కేసులలో ముద్దాయిలైన ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన పెద్ద యంగయ్య, నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామానికి చెందిన కోటయ్య, వినుకొండ మండలం గాంధీనగర్‌కు చెందిన వీరబోయిన బాలయ్య, రొంపిచర్ల మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన తోలుసురి లక్ష్మి నారాయణలపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతు ఏడాది కాలం నుండి పొలాల్లో ట్రాన్స్ఫార్మర్ లను పగులగొట్టి కాపర్ తీగె దొంగలించి పాత ఇనుప దుకాణాలకు అమ్ముతున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధి లోనే కాకుండా పల్నాడు జిల్లాలోని శావల్యా పురం, బండ్లమోటు, వినుకొండ, నకరికల్లు, మాచర్ల టౌన్, రొంపిచర్ల మండలం, ప్రకాశం జిల్లా దొనకొండ, త్రిపురాంతకం, యర్రగొండ పాలెం, పెద్దారవీడు, దర్శి పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పొలాల లోని ట్రాన్స్ఫార్మర్‌లతో కాపర్ తీగె దొంగలించారన్నారు. ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకొని వారి వద్ద నుండి చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీసు సిబ్బందిని డి.ఎస్.పి కె.నాగేశ్వరరావు అభినందించారు.

నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 162 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లు సక్రమంగా పరిష్కరించి ఫిర్యాదు దారుల సంతృప్తి స్థాయి పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమ వారం కలక్టరేట్‌లో గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు ప్రజల నుండి 162 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరిం చాలన్నారు. సక్రమంగా పరిష్కరించకుండా అసమగ్ర సమాచారంతో పిటి షనర్‌కు వివరాలు పంపి పిటీషన్ క్లోజ్‌చేస్తే సంబంధిత క్షేత్ర సిబ్బందితో పాటు జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఓ శేషశ్రీ , డియంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ , డీఆర్డీఏ పీడీ టి.వి.విజయలక్ష్మీ , డిఎస్ఓ కోమలిపద్మ , డిసిహెచ్ఎస్ మయానా మజీదాబి , డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్ , డిసిఓ వీరాచారి జిల్లా అధికారుల పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..

తాడేపల్లిలో ప్యారీ కంపెనీలో నివశిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ బాధితులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. 2009లో కంపెనీ పక్కనే ఉన్న రైల్వే స్థలాల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారిని తొలగిం చారని, అప్పటి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపిస్తామని వాగ్ధానం చేసి, నెరవేర్చలే దన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వాగ్ధానాలు ఇస్తున్నా ఎన్నికల వరకే ఉంటు న్నాయని, తర్వాత పట్టించుకోవట్లే దన్నారు. సొంత ఇళ్లు లేక ప్యారీ కంపెనీ ప్రాంగణంలోనే మొండి కోడలను అడ్డుపెట్టుకొని దాదాపు వంద కుటుంబాలు నివాసం ఉంటున్నామన్నారు. ఆ ప్రాంతంలో చెట్ల పొదలు విపరీతంగా పెరిగి, పాములు, కొండచిలువలు, విషపురుగులు వస్తున్నాయని తెలిపారు. కావున బాధితులకు నివాస స్థలాలు ఇప్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో రాజా, రఫి, తిరుపతమ్మ, గౌసలా, నూరు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసకుమారి తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై అంధులు, వికలాంగులు వేర్వేరు వినతులు..

బృందావన్‌గార్డెన్స్‌లోని వికలాంగుల శాఖ స్థలంలో సుమారు రెండెకరాల స్థలంలో నిర్మించబోయే కమ్యూనిటీ హాల్ విషయంలో విజువల్లీ చాలెంజ్‌డ్ యూత్ అసోసియేషన్, విభిన్న ప్రతిభావంతుల ఆదరణ సేవా సమితి వారు వేర్వేరుగా గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందచేశారు. ఇప్పటికే సదరు స్థలంలో బ్రైలీప్రెస్, వికలాంగుల వసతి గృహం, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కార్యాలయం కొనసాగు తున్నాయని, ఇప్పుడు కమ్యూనిటీ హాల్ పేరుతో స్థలాన్ని దుర్వినియోగం చేయటం సరికాదని, వికలాంగులకు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని అంధుల అసోసియేషన్ కోరింది. కమ్యూనిటీ హాల్ వేరొక చోట ఏర్పాటు చేయాలని కోరారు. కాగా నూతనంగా నిర్మించబోయే భవనంలో అంధులతోపాటు, తమకూ అవకాశం కల్పించాలని దివ్యాంగుల అసోసియేషన్ వారు కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అసోసియేషన్ల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

పుసులూరు హైస్కూల్లో నూతన గదులు నిర్మించాలి

కాకుమాను మండలం, పుసులూరు జెడ్పీ హైస్కూల్ భవనం శిధిలావస్థలో ఉందని, దానిని తొలగించి నూతన గదులు నిర్మించాలని మాజీ కేంద్ర సహాయ మంత్రి జెడి శీలం గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. దాదాపు 40 ఏళ్ల క్రితం ఆ భవనం నిర్మించారని, భవనం శిధిలావస్థలో ఉందని, గతంలో ఫేజ్-1లో నాలుగు గదులు నిర్మించారని, వాటిల్లో బల్లలు, ఇతర సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. వాటిని ఏర్పాటు చేయటంతోపాటు, ఫేజ్-2లో మరో నాలుగు గదులు నిర్మించాలని కోరారు. అలాగే వరగాని-పొన్నూరు రోడ్డు నుండి పుసులూరు గ్రామానికి ఉన్న రోడ్డు అధ్వాన్నంగా ఉందని, మరమ్మతులు చేయాలని కోరామన్నారు.

జిఎంసి గ్రీవెన్స్‌కు 70 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, గ్రీవెన్స్‌లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలు రీఓపెన్ కాకుండా సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర్ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో తొలుత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 23 అర్జీలు స్వీకరించారు. అనంతరం జరిగిన గ్రీవెన్స్‌లో 47 అర్జీలు స్వీకరించి, పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులకు అందచేశారు. నిర్ధేశిత గడువులోగా అర్జీలు నాణ్యతగా పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, సిటి ప్లానర్ రాంబాబు, మేనేజర్ బాలాజీబాష తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

రోడ్ల నిర్మాణంలో ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో నూతన రోడ్లను డ్రైన్ టు డ్రైన్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రైన్ కల్వర్ట్‌పై తప్పనిసరిగా మ్యాన్‌హోల్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం కమిషనర్ బృందావన్ గార్డెన్స్, విజయపురి కాలనీ, నవభారత్ నగర్, వికాస్ నగర్, ఎల్ఆర్ కాలనీ, వాసవి నగర్ ప్రాంతాల్లో పర్యటించి, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య చెరువులో రిటైనింగ్‌వాల్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ వెంబడి ఔషద మొక్కలను నాటించాలన్నారు. నవభారత్ నగర్ 2వ లైన్‌ని పరిశీలించి, నూతన రోడ్డును ఎండ్‌టుఎండ్ నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, నూతన రోడ్డు ఏర్పాటు సమయంలోనే రోడ్డు, డ్రైన్ల పై ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో సిసి రోడ్లు, డ్రైన్లని పరిశీలించారు. పర్యటనలో కార్పొరేటర్ వి.శ్రీరామ్‌ప్రసాద్, డిఈఈ రమేష్‌బాబు, ఎస్.ఎస్. సోమశేఖర్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



అన్నమయ్య చెరువును పరిశీలిస్తున్న కమిషనర్